ఈ–పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం, జులై 10, 2026

## మద్యం మత్తులో ఘోరం.. అంబర్‌పేటలో
# ఉరివేసుకుని శానిటేషన్ వర్కర్ మృతి!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 10:** అంబర్‌పేటల జరంత విషాదకరమైన సంఘటన జరిగింది భయ్యా. .. ఇన్ స్పెక్టర్ టి.కిరణ్ కుమార్ సారు చెప్పిన ముచ్చట ఇట్లుంది..మద్యం అలవాటు ఉన్న ఎం. నిఖిల్ కుమార్ (25) అనే జీహెచ్ఎంసీ శానిటేషన్ వర్కర్ ఇయ్యాల మధ్యాహ్నం 3:30 గంటల టైమ్‌ల బాగ్ అంబర్‌పేట్ తురాబ్‌నగర్‌లోని తన ఇంటి బెడ్‌రూమ్‌లో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకున్నడు.అది చూసిన కుటుంబ సభ్యులు షాక్ అయి, వెంటనే అతన్ని కిందకు దించి కాపాడటానికి సీపీఆర్ చేసింండ్రు. కానీ అప్పటికే జరగకూడనిది జరిగిపోయింది. 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి చెక్ చేస్తే నిఖిల్ అప్పటికే చనిపోయాడని కన్ఫర్మ్ చేసింండ్రు. ఈ దారుణంపై మృతుని అన్న మహంకాళి టెంపుల్ పక్కన ఉండే మరో శానిటేషన్ వర్కర్ ఎం. సాయి కిరణ్ అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చిండు. తమ్ముడి సావుపై ఎవరిమీద డౌట్ లేదని, ఫుల్లుగా మద్యం మత్తులోనే ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉండొచ్చని చెప్పిండు. పోలీసులు కేసు ఫైల్ చేసుకొని దర్యాప్తు నడిపిస్తుండ్రు.



నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. త్వరలో మరో 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు: పొంగులేటి 2




అరెస్ట్ చేసినా.. చంపేసినా ఇక స్వదేశానికి వెళ్తా: షేక్ హసీనా సంచలన ప్రకటన 2



నాలుగు దశాబ్దాల తర్వాత సరికొత్త చరిత్ర.. న్యూజిలాండ్‌లో అడుగుపెట్టిన ప్రధాని మోదీ.! 2



ట్రంప్‌ను చంపేందుకు ఇరాన్ మాస్టర్ ప్లాన్- ఇజ్రాయెల్ నిఘా వర్గాల హెచ్చరిక 2




# ఫారాలు పంచకుండానే
# 94 శాతం ఖేల్ ఖతం..

- ఆఫీసర్ల లెక్కలు చూసి ఎమ్మెల్యే కాలేరు గరం!
- ఫారాలు పంచుడు అంతా ఉత్తదే... సగం కూడా కాలేదని ఫైర్!
- అడ్రస్ మారినోళ్ల ముచ్చట చెప్పిన్రు..
- ఎమ్మెల్యే ముందు ఆఫీసర్లు కవర్ చేసిన్రు!
- తూతూమంత్రం సర్వే లెక్కలతో ఆఫీసర్ల ఆర్భాటం!
- అంబర్‌పేటల ఓటర్ల ఒడబోత అంతా అయోమయం...

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 10:** ఇంటర్నెట్ స్పీడును మించిపోయి అంబర్‌పేట ఆఫీసర్లు బుల్లెట్ కంటే ఫాస్ట్‌గా లెక్కలు తేల్చేశారు. గల్లీల జనాలకు ఫారాలు అందలే కానీ.. ఆఫీస్ రూమ్‌ల కూసొని చూస్తున్న "94 పర్సంటేజ్ ఖతమ్.. ఇక డిజిటలైజేషన్ స్టార్ట్" అంటూ అధికారులు ఆర్భాటం చేస్తుండేసరికి లోకల్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్న ఫుల్ గరం అయిపోయిండు..

### లెక్కల కిరికిరి.. ఆఫీసర్ల హడావుడి!

నియోజకవర్గంలో దాదాపు 2 లక్షల 83 వేల మంది ఓటర్లు ఉంటే.. అందులో 2 లక్షల 80 వేల మందికి ఎన్యుమరేషన్ ఫారాలు పంచేసినామని అధికారులు కలరింగ్ ఇచ్చారు. తీరా గ్రౌండ్ లెవెల్‌లో చూస్తే సగం మందికి కూడా ఫారాలు అందలేవు. జనాల నుంచి కంప్లైంట్లు డబ్బాల కొద్దీ వచ్చేసరికి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సారు శుక్రవారం హుటాహుటిన సర్కిల్ ఆర్వో మారుతీదివాకర్, బీఎల్వోల పబ్లిక్ ఇంఛార్జ్‌లతో అర్జెంట్ పంచాయితీ పెట్టారు.

# ఓటరు సర్వేని లైట్ తీసుకుంటే
# సీన్ రివర్స్ అయితది భాయి

### - ఎమ్మెల్యే కాలేరు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 10:** ఓటర్ల లిస్టుల పేర్లు సరిచేసే ముచ్చటను ఎవరైనా లైట్ తీసుకుంటే.. ఆఖరికి ఓటే లేకుండా పోయి మస్త్ తిప్పలైతదని అంబర్‌పేట లేకపోతే ఓటు గల్లంతు కావడం ఖాయమని స్పష్టం చేసిండు.ఇయ్యాల శుక్రవారం గోల్నాకలోని క్యాంపు ఆఫీసుల ఎమ్మెల్యే అన్న స్వయంగా కూర్చుని..తన ఎన్యూమరేషన్ పత్రాలను పక్కాగా భర్తీ చేసి.అక్కడే ఉన్న ఆర్వో, డీసీ మారుతీ దివాకర్ ముందట బూత్



గోల్నాక క్యాంపు ఆఫీసుల ఓటు ఫారం నింపి ఆఫీసర్లకు అప్పజెప్పుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్న పబ్లిక్‌కి గట్టిగనే చెప్పిండు. ప్రతి ఒక్కరు తమ ఓటరు వివరాలను పక్కాగా నమోదు చేసుకోవాలని, లెవల్ అధికారులకు ఆ పేపర్లను చేతికి ఇచ్చిండు.ఇగ అం పెద్ద లీడరే స్వయంగా లైన్ లోకి వచ్చి ఫారాలు నింపినంక..ఇక పబ్లిక్ ఆలస్యం చేస్తే ఎట్లా భై..

### ఏంది మీ తూతూమంత్రం సర్వే?

"గల్లీల జనాలు ఫారాలు రాలేదని నెత్తి నోరు మొత్తుకుంటుంటే.. మీరేమో లెక్కలు జబర్దస్త్ చూపిస్తున్నారు.. ఏంది ఈ కిరికిరి?" అని ఎమ్మెల్యే అడిగితే.. "అడ్రస్ మారిన ఓటర్లను కలిపి గీ లెక్కలు వేసినాం సార్" అని ఆఫీసర్లు కవర్ చేసే ప్రయత్నం చేశారు. దాంతో మరింత ఆగ్రహించిన ఎమ్మెల్యే.. "అవగాహన లేని బీఎల్వోలను పెట్టుకొని, తూతూ మంత్రంగా ఫారాలు పంపిణీ చేసి చేతులు దులుపుకుంటే నడవదిక్కడ" అని గట్టిగనే వార్నింగ్ ఇచ్చిండు.

### ఎమ్మెల్యే కాలేరు అన్న స్ట్రిక్ట్ ఆర్డర్:

రాజకీయం పక్కన పెట్టి.. ప్రతి ఒక్కరికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందాలి. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు లిస్ట్ లోంచి లేచిపోవడానికి వీల్లేదు.. ప్రత్యేక చర్యలు తీస్కోని పని పక్కాగా చేయాల్సిందే..

పని చేయకుండా పేపర్లు నింపితే పబ్లిక్ ఊరుకోరని మన లీడర్ గట్టిగనే చెప్పిండు. మరి ఆఫీసర్లు ఇప్పుడైనా గల్లీల్లోకి దిగుతారో.. లేక ఏసీ రూమ్ లోనే డిజిటల్ మాయ ఎలా చేస్తారో చూడాలి భాయ్..!.




# మందకృష్ణ అన్నకు బర్త్ డే గ్రీటింగ్స్..

### మర్యాదపూర్వకంగా కలిసిన శివసేన బాస్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 10:** అన్ని వర్గాల కోసం ఎప్పుడూ ఫైట్ చేసే గ్రేట్ లీడర్, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నకు ఇవాళ బర్త్‌డే జోష్ నడిచింది. శివసేన (ఉద్ధవ్ థాక్రే) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ భాయ్.. ఇవాళ మందకృష్ణ అన్నను మర్యాదపూర్వకంగా కలిసి, షేక్‌హ్యాండ్ ఇచ్చి, దిల్ సే జన్మదిన శుభాకాంక్షలు తెలిపిండు. అన్న పోరాటాలకి ఫుల్ రెస్పెక్ట్ ఇస్తూ బర్త్ డే శుభాకాంక్షలు తెలపడం కిర్రాక్ అనిపించింది!

# వైర్లకు తాకుతున్న కొమ్మల కటింగ్..

### విజయ్ కుమార్ గౌడ్ మార్క్ కిర్రాక్ సిట్టింగ్!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 10:** అంబర్‌పేట్ డివిజన్ బాపునగర్‌లో మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ భాయ్ బస్తీ ముచ్చట్లు అడిగి తెలుసుకున్నడు. ఈ టైంల విద్యుత్ వైర్లపై, ఇండ్లపై ప్రమాదకరంగా వంగిన చెట్ల కొమ్మలను తీసేయాలని లోకల్ పబ్లిక్ లీడర్ దృష్టికి తెచ్చిండ్రు. గౌడ్ అన్న అన్ ద స్పాట్ యాక్షన్ తీసుకుంటూ వెంటనే హార్టికల్చర్ సిబ్బందిని పిలిపించి, లైవ్‌లో ఉండి ఆ ప్రమాదకరమైన కొమ్మలన్నిటినీ కట్ చేయించి పబ్లిక్ టెన్షన్ దూరం చేసిండ్రు.ఈ స్పాట్ వర్క్‌లో బీఆర్ఎస్ సీనియర్ లీడర్లు వెంకటేశ్ అట్లనే హార్టికల్చర్ టీం అంతా కలిసి పని ముగించిన్రు..

# పైసల్-పెన్షన్-ప్లాట్ల కోసం ఫైట్..

### త్యాగాలు చేసినోళ్లకు గుర్తింపు ఇయ్యాలె సార్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 10:**

తెలంగాణ కోసం ప్రాణాలు పెట్టిన ఉద్యమకారు లకు పక్కా న్యాయం జరగాలని అంబర్‌పేట తహసీల్దార్ ఆఫీస్ ముందట జరంత రచ్చ నడిచింది. అంబర్‌పేట టీజేఏసీ కన్వీనర్ గుడిసె రూబీ స్టీవెన్ సన్ లీడర్‌షిప్‌లో ఉద్యమకారులంతా కలిసి ఇయ్యాల శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన్రు.



ఈ సందర్భంగా రూబీ స్టీవెన్ సన్ భాయ్ మాట్లాడుతూ... తెలంగాణ కోసం అంబర్‌పేట (హైదరాబాద్) నుంచి నిర్మల్ (ఆదిలాబాద్) వరకు 360 కిలోమీటర్లు పాదయాత్ర చేసి దమ్ము చూపించామని, కానీ సర్కార్ నుంచి సరైన గుర్తింపు రాలేదని మొత్తుకున్నరు. చెప్పిన ముచ్చట ప్రకారం.. ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ప్లాట్, 25 వేల రూపాయల పెన్షన్, హెల్త్ ఇన్సూరెన్స్ పక్కా ఇయ్యాలె అని గట్టిగా డిమాండ్ చేసిన్రు. గవర్నమెంట్ స్కీమ్‌లలో కూడా తమకే ఫస్ట్ ప్రిఫరెన్స్ ఉండాలన్నరు. ఈ తహసీల్దార్ పంచాయితీలో జేఏసీ లీడర్లు జహంగీర్ సూర్యవంశీ , వర్కాల శ్రీకాంత్ , వెంకటేష్ , ఆలంపల్లి రవి తదితర దోస్తులంతా కలిసి గట్టి నినాదాలు కొట్టిండ్రు.

# సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం గర్జన..

### 2029ల 117 సీట్లు పక్కా.. రాముని మీద ఆన..!

ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, జూలై 10: సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లీడర్‌షిప్‌ల జరిగిన 'రైతు ఆశీర్వాద సభ'కు పోయి ఫుల్ పొలిటికల్ హీట్ పెంచిండ్రు. వేదిక మీదికెళ్ళి వానాకాలం రైతు భరోసా లాస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రూ. 1,009 కోట్లు బటన్ నొక్కి రైతుల అకౌంట్లలో వేసిండ్రు. దీంతో ఇప్పటిదాకా రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని 74 లక్షల మంది రైతులకు జల్సాగా జమ చేసినట్లయింది.సభల రేవంత్ అన్న తన పాత ముచ్చట్లు గుర్తు చేసుకుంటూ కిర్రాక్ స్పీచ్ ఇచ్చిండ్రు..ఖమ్మం నా పొలిటికల్ లైఫ్‌కి గుండెకాయ అని 2023 జులైల బీఆర్ఎస్ అహంకారాన్ని కాదని పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌ల చేరినప్పుడు జనం ఉప్పెనలా వచ్చిండ్రన్నడు. మళ్లీ 36 నెలల తర్వాత అదే జులైల ప్రజాపాలనను ఆశీర్వదించ డానికి రైతులు మళ్లీ ఉప్పెనలా తరలివచ్చిండ్రని చెప్పిండు .. బీఆర్ఎస్‌ను మళ్లీ మొలకెత్తనీయకుండా ఆ పాపాల భైరవుడిని (కేసీఆర్‌ను) జనాలు



ఫాంహౌస్‌లో బంధించిండ్రని, ఎన్నికలల 64 సీట్లు గెలిచి, ఉపఎన్నికలల మరో రెండు కొట్టి మా దమ్ము చూపించినామని మస్తు గర్వంగా చెప్పిండ్రు. 2029 జూన్ అసెంబ్లీ ఎన్నికలల నియోజకవర్గాల విభజన జరిగి సీట్లు 182కి పెరిగినా... అందులో కాంగ్రెస్ ఒంటరిగానే 117 సీట్లు గెలిచి రెండోసారి సగర్వంగా కుర్చీ ఎక్కుతదని భద్రాద్రి రాముడి మీద ఒట్టేసి గంటాపథంగా చెప్పిండ్రు. ఇది నా మాట కాదు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పూనిన ప్రతిన అని రేవంత్ అన్న సింహగర్జన చేసిండ్రు..



# బీసీల పంచాయితీ..

### దోస్తులంతా ఒక్కటైతేనే వస్తాది రాజ్యాధికారం మరి..!

**ఇయ్యాల్టి న్యూస్, కాచిగూడ, జూలై 10:** నారాయణగూడ బీసీ సంక్షేమ సంఘం ఆఫీస్‌ల అధ్యక్షుడు నందగోపాల్ ఆధ్వర్యంలో లీడర్లంతా కలిసి అఖిలపక్ష మీటింగ్ పెట్టి గట్టిగ రచ్చ లేపిండ్రు. "దేశంలో ఎవరికీ లేని ఆంక్షలు మనకెందుకు భయ్యా.. క్రిమిలేయర్ ఎత్తేసి, సెంట్రల్‌ల స్పెషల్ మినిస్ట్రీ పెట్టాలె, పీఎం సాబ్ అఖిలపక్ష మీటింగ్ పెట్టాలె" అని డిమాండ్ చేసిన్రు. సర్ పోర్టల్‌ల ప్రతి ఒక్కరు డిటెయిల్స్ పక్కా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చిండ్రు. ఈ మీటింగ్‌ల పెద్దమనుషులు మాట్లాడిన కిర్రాక్ మాటలు ఏందంటే ముందుగా మాజీ గవర్నర్ బండారు దత్తన్న.. "కులగణన చేస్తేనే బీసీల లెక్క తేలుతది. 56 శాతం జనాభా ఉన్నా 78 ఏళ్లుగా అన్యాయమే జరుగుతుందన్నడు..ఇక పెద్ద మనిషి వి. హనుమంతన్న మాట్లడుతూ.. 78 ఏండ్ల అణచివేత చాలు.. ఇక రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో రిజర్వేషన్లు సాధించి తీరుతాం అన్నడు.

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సాబు మాట్లాడుతూ.. "బీసీలను ఓటు బ్యాంకు చేసిండ్రు తప్ప సీట్లెక్కనియ్యట్లేదని క్రిమిలేయర్ పెట్టి అడుగడుగునా తొక్కుతుండ్రుని చెప్పిండు.మండలి ప్రతి పక్షనేత మధుసూదనా చారి ఏమన్నడంటే..కష్టపడి సృష్టించేటోళ్లు రోడ్డెక్కితే.. అనుభవించేటోళ్లు జల్సాలు చేస్తున్నరని.. జనాభా దామాషా ప్రకారం న్యాయం జరగాలన్నడు..ఈ జోష్ ఉన్న పంచాయితీలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ , స్టూడెంట్ జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ , రక్షక దళం ఉదయ్, లీడర్లు శివమ్మ, తారకేశ్వరి, రూప, శివకుమార్ , ఆంజనేయులు, వేణు, గోవింద్ భాయ్‌లు, అక్కలంతా కలిసి ఫుల్ సపోర్ట్ ఇచ్చిన్రు.

# జర్నలిస్టుల జబర్దస్త్ డిమాండ్.. బస్సెక్కితే ఫ్రీ జర్నీ ఉండాలె బాస్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 10:**

తెలంగాణ జర్నలిస్టులు మస్తు గరం అయ్యిండ్రు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇయ్యాలని గట్టిగా పట్టుబట్టిండ్రు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పిలుపుతో లీడర్లు అందరూ కలిసి రచ్చ లేపిండ్రు. హుస్నాబాద్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, సచివాలయంలో అదనపు కార్యదర్శి సునీతాదేవి కి, అట్లనే బస్ భవన్‌లో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి వినతిపత్రాలు ఇచ్చుకుంటూ ఫుల్ యాక్టీవ్ అయిండ్రు.

"ఆడవాళ్లకు ఫ్రీ ఇచ్చినప్పుడు.. పబ్లిక్ కోసం కష్టపడే మాకెందుకు ఇయ్యరు భయ్యా?" అని ఫెడరేషన్ ప్రెసిడెంట్ మామిడి సోమయ్య , జనరల్ సెక్రటరీ తన్నీరు శ్రీనివాస్ గట్టిగ క్వశ్చన్ చేసిండ్రు. పేరుకే 1/3 రాయితీ అని చెప్పి సగం పైసలు గుంజినట్లు, వార్తల కోసం తిరిగేటోళ్లకు చార్జీల భారం కిర్రాక్ లాగా పడుతుందని మొత్తుకున్నారు. అందుకే తెలంగాణ అంతా ఫ్రీ జర్నీ ఇచ్చి, పక్క రాష్ట్రాలకు పోతే రాయితీ కల్పించాలని డిమాండ్ చేసిండ్రు. ఈ పంచాయితీలో నేషనల్ కౌన్సిల్ హైదరాబాద్ మెంబర్ రామారావు , పద్మనాభరావు , ప్రెసిడెంట్ వి. రవికుమార్ , లీడర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్ , ఎం. రవికుమార్ తదితర జర్నలిస్ట్ భాయ్‌లు అంతా కలిసి ఫుల్ జోష్‌తో పాల్గొనిండ్రు.



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్
శుక్రవారం, జులై 10, 2026


# షేర్ మార్కెట్‌లో జోష్.. 827 పాయింట్లు దూసుకెళ్లిన సెన్సెక్స్




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. ఐటీ, ఆర్థికం, స్థిరాస్తి రంగ షేర్లలో జోరుగా కొనుగోళ్లు జరగడంతో ప్రధాన సూచీలు ఒక శాతానికి పైగా ఎగిశాయి. జూన్ త్రైమాసిక ఫలితాల సీజన్ ప్రారంభం కావడంతో ఇన్వెస్టర్లలో ఆశావహ వాతావరణం నెలకొంది.బీఎస్ఈ సెన్సెక్స్ 827.57 పాయింట్లు పెరిగి 77,569.39 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 244.10 పాయింట్లు ఎగిసి 24,206.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఐటీ సూచీ దాదాపు 2 శాతం పెరగడం విశేషం. నిఫ్టీ రియాల్టీ సూచీ 3 శాతానికి పైగా, పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 3 శాతం వరకు ఎగిసింది.

నిఫ్టీ50 సూచీలో జియో ఫైనాన్షియల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, రిలయన్స్, ఎస్‌బీఐ లైఫ్ వంటి షేర్లు లాభపడ్డాయి. డాక్టర్ రెడ్డీస్, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా షేర్లు నష్టాల్లో స్థిరపడ్డాయి.

## హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం: మహేశ్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 10:** హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రతిపక్షాలపై విమర్శల జడివాన కురిపించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని



ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి కుంగిపోయే ప్రాజెక్టులు కట్టిన మీరు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి గడువులు విధించడం హాస్యాస్పదమని మహేశ్ గౌడ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మార్క్ అభివృద్ధి చూసి ఆయనకు మిట్టమధ్యాహ్నమే చుక్కలు కనిపిస్తున్నాయన్నారు. హరీశ్ రావు ఒకవేళ కాంగ్రెస్‌లోకి వస్తానంటే... తమ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో (పీఏసీ) చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1,400 కోట్లు ఎలా జమ అయ్యాయో చెప్పాలని నిలదీశారు.

నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉండి నీళ్ల దోపిడీని ప్రశ్నించని ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్... ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా కనిపిస్తోందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ హామీ ఏమైందని ప్రశ్నించారు. గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

## పూరి రథయాత్ర.. డ్రోన్లపై నిషేధం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** జన్నాథుడి రథయాత్ర కోసం పూరిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జూలై 16వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రథయాత్ర జరగనున్నది. అయితే ఆ సమయంలో డ్రోన్లపై నిషేధం విధించారు. అయిదు కిలోమీటర్ల పరిధి వరకు నో ఫ్లయింగ్ జోన్ ప్రకటించారు. రథయాత్రను నిర్విఘ్నంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. అయితే అనుమతి ఉన్న ఏజెన్సీలు తమ డ్రోన్లను ఆపరేట్ చేసుకునే సౌకర్యం కల్పించారు. ఏరియల్ సర్వే, సెక్యూర్టీ ఆపరేషన్స్, ఏరియల్ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, మ్యాపింగ్, డాక్యుమెంటేషన్, డిజాస్టర్ రెస్పాన్స్ కోసం డ్రోన్లను వినియోగించనున్నారు. దీనికి జిల్లా యంత్రాంగం అనుమతి అవసరం ఉంటుంది.



# అరెస్ట్ చేసినా.. చంపేసినా ఇక స్వదేశానికి వెళ్తా

### షేక్ హసీనా సంచలన ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తన స్వదేశానికి తిరిగి వెళ్లడంపై మరోసారి సంచలన ప్రకటన చేశారు. తనను అరెస్ట్ చేసినా.. చంపేసినా సరే తాను ఈ ఏడాది డిసెంబర్‌లో స్వదేశానికి వెళ్తానన్నారు. తనపై మరణశిక్ష పడినప్పటికీ, స్వదేశానికి తిరిగి వస్తే అరెస్ట్ లేదా ప్రాణాపాయం పొంచి ఉందని తెలిసినప్పటికీ తాను ఈ ఏడాది డిసెంబర్ నాటికి తిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్లనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. 2024 ఆగస్టులో విద్యార్థుల భారీ ఉద్యమం కారణంగా ఆమె పదవిని కోల్పోయింది.ఆ తర్వాత తన దేశం నుంచి పారిపోయి వచ్చి ప్రస్తుతం ప్రస్తుతం భారత్‌లో ఆమె ఆశ్రయం పొందుతున్నారు. ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతు తన భవిష్యత్ ప్రణాళికలపై స్పందించారు. తనతో పాటు దేశం దాటి వెళ్లిన అవామీ లీగ్ పార్టీకి చెందిన ఇతర ముఖ్య నేతలందరూ




స్వచ్ఛందంగా డిసెంబర్‌లో బంగ్లాదేశ్ చేరుకుంటామన్నారు. అక్కడ కోర్టుల ముందు లొంగిపోతామని హసీనా స్పష్టం చేశారు.నాకు మరణమే వస్తే, అది నా తల్లిదండ్రులు సమాధి చేయబడిన, వారి రక్తం చిందిన నా సొంత గడ్డపైనే రావాలని కోరుకుంటున్నానన్నారు.

## ట్రంప్‌ను చంపేందుకు ఇరాన్ మాస్టర్ ప్లాన్

### - ఇజ్రాయెల్ నిఘా వర్గాల హెచ్చరిక

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హతమార్చేందుకు ఇరాన్ పన్నిన తాజా కుట్రలను ఇజ్రాయెల్ నిఘా వర్గాలు పసిగట్టాయి. ఈ ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ఇజ్రాయెల్ వాషింగ్టన్‌తో పంచుకున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ ఘర్షణలు మట్లుదలైన వేళ ఇజ్రాయెల్ నివేదిక సంచలనం రేపుతోంది. ఇది పశ్చిమాసియాలో యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుందేమోనన్న ఆందోళనలను పెంచుతోంది. అటు తాజా ఘర్షణలను ట్రంప్ నెతన్యాహుకు వివరించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం తెలిపింది. ఇరువురి మధ్య కొనసాగుతున్న నిరంతర చర్చల్లో భాగంగా గల్ఫ్‌లో అమెరికా కదలికలపై నెతన్యాహుకు ట్రంప్




సమాచారం అందించినట్లు పేర్కొంది. ఇదే సమయంలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్, ఆయన అనుచరుల తీరుపై నెతన్యాహు ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ ఉనికికి వ్యతిరేకంగా వారు ప్రకటనలు చేస్తున్నారని ట్రంప్‌నకు చెప్పారు. ఇజ్రాయెల్ సరిహద్దుల వెంబడి భద్రతా మండలాల ఆవశ్యకతను ప్రస్తావించారు.

# ఇంజినీరింగ్ విద్యార్థులకు భారీ ఊరట..

### ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 10:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మొదటి సంవత్సరం విద్యార్థుల ఫీజులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. అలాగే కళాశాలలు విద్యార్థుల నుంచి ముందస్తుగా ఫీజులు వసూలు చేయకుండా అడ్మిషన్లు ఇవ్వాలని స్పష్టం చేసింది. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వం ఇచ్చిన హామీని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తైన తర్వాత జులై 31లోపు దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల ఖాతాల్లో ఆగస్టు 15లోగా ఫీజు మొత్తాలు జమ చేయాలని ఆదేశించింది. అనంతరం విద్యార్థులు ఆయా కళాశాలలకు ఫీజులను చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది.ఇక రెండో, మూడో, నాలుగో సంవత్సరం విద్యార్థుల ఫీజుల చెల్లింపుల విషయంలోనూ ప్రభుత్వం అంగీకారం తెలిపిన నేపథ్యంలో, వారు ఈ నెల 15లోపు పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 29లోగా వారి ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ జమ చేయాలని కోర్టు ఆదేశించింది. విద్యార్థుల వివరాలను ఈ నెల 13లోపు సమర్పించాలని ప్రభుత్వం పేర్కొనగా, అందిన దరఖాస్తుల్లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిష్కరించిన తర్వాత 14 రోజుల్లోగా ఫీజు మొత్తాలను విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చింది.




## కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన బీఆర్ఎస్ నేతల బృందం..


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** కేంద్ర ఎన్నికల సంఘాన్ని(ఈసీఐ) బీఆర్ఎస్ నేతల బృందం కలిసింది. ఇయాల (శుక్రవారం) ఢిల్లీకి చేరుకున్న నేతలంతా సర్ ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణలో డబుల్, డూప్లికేట్ ఓట్ల తొలగింపు వంటి అంశాలను ఈసీఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈసీఐని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఓటర్ జాబితాలో ఉన్న డబుల్, డూప్లికేట్ ఓట్లను గుర్తించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. అలాగే ఓటర్ గుర్తింపు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా నకిలీ, డూప్లికేట్ ఓట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సూచించారు. అదే సమయంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపైనా పలు సూచనలు చేసినట్లు బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు. ఓటర్ జాబితాల ప్రక్షాళన పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా జరగాలని ఈసీఐకి సూచించారు.




# 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు రెడీ

### - చెన్నైలో బిగ్ బాష్ లీగ్ మ్యాచ్: మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** 2030లో కామన్వెల్త్ క్రీడలకు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 2036లో భారత్?లో ఒలింపిక్స్ నిర్వహించడానికి తాము తీవ్రంగా శ్రమిస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. ఈ ప్రపంచ స్థాయి ఈవెంట్‌లను నిర్వహించడానికి క్రీడా మౌలిక సదుపాయాలను భారీ స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. 2032లో బ్రిస్బేన్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. చెన్నైలో బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ జరగనుండటం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఏ క్రీడా లీగ్‌కైనా, భారతదేశంలో ఒక ఈవెంట్‌ను నిర్వహించడం విస్తృతమైన గుర్తింపు లభిస్తాయని చెప్పారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న మోదీ, మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ సందర్శించారు.



అనంతరం ఆయన ఈ మేరకు మాట్లాడారు. చరిత్రాత్మక క్రీడా వేదికను సందర్శించిన సందర్భంగా ప్రధాని మోదీ, యువ క్రికెటర్ల జెర్సీలపై సంతకాలు చేశారు. అనంతరం, క్రీడా ప్రతిభావంతులతో ముచ్చటించారు. ఆస్ట్రేలియా అధికారిక చిహ్నమైన "రూబీ ది రూ"తో ఫొటోలు దిగుతూ సరదాగా గడిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్ని తప్పుబట్టడం సరికాదు: ఈటల

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 10:** ప్రజల ప్రయోజనాల విషయంలో తనకు తెలంగాణే మొదటి ప్రాధాన్యమని, ఆ తర్వాతే పార్టీ, వ్యక్తిగత అంశాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. తాను ఎవరో చెప్పినట్లు మాట్లాడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. సాగునీటి నిర్వహణ, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టుల్లోకి నీరు వస్తున్నప్పటికీ ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఈటల ఆరోపించారు. వర్షాకాలంలోనూ సాగునీరు అందక రైతులు కష్టాలు పడుతున్నారని, ముఖ్యంగా ఎస్ఆర్ఎస్‌పీ కాల్వల కింద బోర్లు, బావులు లేకుండా వ్యవసాయం చేయడం సాధ్యం కాదని చెప్పారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, ఆత్మగౌరవం కోసమే జరిగిందని ఈటల గుర్తుచేశారు.



రాజకీయాలు, సిద్ధాంతాలు వేరైనా మూలాలను మరచిపోవద్దన్నారు. కాళేశ్వరం కంటే ముందే వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జలయజ్ఞం ద్వారా ప్రాణహిత జలాలను తీసుకురావాలనే ప్రణాళిక రూపొందిందని, శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు వంటి ప్రాజెక్టులకు అప్పుడే శ్రీకారం చుట్టారని వివరించారు.



## భారత ఆర్థిక వ్యవస్థకు సరికొత్త ఊపు..

### రికార్డు స్థాయికి దేశ విదేశీ మారక నిల్వలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** భారత ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా దేశ విదేశీ మారక నిల్వలు మరోసారి భారీగా పెరిగాయి. జూలై 3 తో ముగిసిన వారానికి గాను దేశ ఫారెక్స్ నిల్వలు ఏకంగా 7.26 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 60,600 కోట్లు) పెరిగి, మొత్తంగా 674.19 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరుకున్నాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం వెల్లడించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న సానుకూల పరిణామాలు, దేశీయ మార్కెట్లలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తరలిరావడమే ఈ వృద్ధికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఫారెక్స్ నిల్వల్లో అత్యంత కీలకమైన విదేశీ కరెన్సీ ఆస్తులు ఈ వారంలో 6.13 బిలియన్ డాలర్లు పెరిగి 591.56 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అదే విధంగా దేశంలోని బంగారు నిల్వల విలువ కూడా 1.05 బిలియన్ డాలర్లు వృద్ధి చెంది 60.15 బిలియన్ డాలర్ల మార్కును తాకింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి వద్ద ఉన్న ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు కూడా స్వల్పంగా పెరిగాయి. ఈ భారీ నిల్వల వల్ల అంతర్జాతీయంగా రూపాయి విలువ స్థిరంగా ఉండటం తో పాటు, ఎలాంటి ప్రపంచ ఆర్థిక సంక్షోభాలనైనా తట్టుకునే పటిష్టమైన స్థితికి భారతదేశం చేరుకుందని ఆర్బీఐ వర్గాలు తెలిపాయి.

## మద్రాస్ హైకోర్టులో విజయ్ ప్రభుత్వానికి భారీ ఊరట!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** విజయ్ ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు ఉద్యోగ పత్రాల పంపిణీకి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ నియామక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లవచ్చని కోర్టు స్పష్టం చేసింది. ఉద్యోగ నియామకాలు కేవలం 'తాత్కాలికం' మాత్రమేనని న్యాయస్థానం మెలిక పెట్టింది. భవిష్యత్తులో తుది తీర్పుకు లోబడి ఈ నియామకాలు ఉంటాయని స్పష్టం చేసింది. జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్ శక్తివేల్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపింది.



## నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. త్వరలో మరో 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు: పొంగులేటి

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, జూలై 10:** పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేందుకు పని చేస్తున్నామన్నారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో మాట్లాడిన మంత్రి.. తొలి రెండేళ్లలో సుమారు 71 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, త్వరలో మరో 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని ప్రతి గజాన్ని సర్వే చేసి సాగులో ఉన్నా రైతులకు మ్యాప్ లతో సహా భూధార్ కార్డులను అందజేస్తామన్నారు. రైతులను రాజులను చేస్తామని చెప్పినట్లుగా ఆ ప్రయత్నం చేస్తున్నామన్నారు.



రాష్ట్రంలో వచ్చిన ప్రతి ఎలక్షన్?లో ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారంటే అదే మా పని తీరుకు నిదర్శనం అన్నారు.



## నాలుగు దశాబ్దాల తర్వాత సరికొత్త చరిత్ర..

### న్యూజిలాండ్‌లో అడుగుపెట్టిన ప్రధాని మోదీ.!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** భారత విదేశాంగ విధానంలో మరో కీలక అధ్యాయం మొదలైంది. ఆస్ట్రేలియాలో అత్యంత విజయవంతమైన పర్యటనను ముగించుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఇవాళ (శుక్రవారం) న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరానికి చేరుకున్నారు. గత నాలుగు దశాబ్దాలలో ఒక భారత ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ పర్యటనకు విచ్చేశారు. విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి పీఎం లక్సన్ ఆత్మీయంగా కౌగిలించుకుని సాదర స్వాగతం పలికారు.ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. గత రెండేళ్లుగా భారత్–న్యూజిలాండ్ మధ్య వాణిజ్యం, రక్షణ రంగాలలో అద్భుతమైన ప్రగతి కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో కుదిరిన 'సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు మరింత ఊపునిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.



## కాంగ్రెస్ నేతలకు కంటి పరీక్షలు చేయించాలి

### - కేంద్ర మంత్రి బండి సంజయ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 10:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని బండి సంజయ్ మరోసారి ఆరోపించారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు.

# మటన్ బోలేతో చికెన్ దాల్తారే బాయ్.. పెళ్లిళ్ల దావత్ కాస్తా దంగల్ అయిపాయె!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:** బీహార్‌లోని సహర్సా జిల్లాలో ఒక్క మటన్ ముక్క కోసం పెళ్లి పందిరి కాస్త రణరంగం అయిపోయింది. దావత్‌ల మటన్ పెడతామని చెప్పి, ప్లేట్లలో చికెన్ వడ్డించేసరికి పెళ్లికొడుకు సైడ్ జనాలు ఫుల్ గరం అయిపోయారు. "మాకు మటన్ ఇస్తామని మోసం చేస్తారా?" అంటూ పెళ్లికూతురు వాళ్లతో పంచాయితీ పెట్టుకున్నారు. మహమ్మద్ అబ్దుల్లా అనే నవాబ్‌కి, మహిసి బ్లాక్‌కి చెందిన అమ్మాయితో గురువారం మస్త్ గా పెళ్లి అయిపోయింది. అంతా ఖతం అయ్యాక, దావత్ కోసం అందరూ కూర్చున్నారు. మెనూల చేంజ్ చూసి పెళ్లికొడుకు బంధువులు రచ్చ లేపారు. మాట మాట పెరిగి, ఇరుపక్షాలు లైవ్‌లోనే కుస్తీ పోటీలు పెట్టుకున్నంత పని చేశారు. అక్కడున్న కర్రలు, చేతికి దొరికిన వస్తువులతో ఒకరినొకరు చితక్కొట్టుకున్నారు. ఈటింగ్‌లో పెళ్లికొడుకు పై వచ్చిన ఒక ఆరుగురు గట్టిగ దెబ్బలు తిని హాస్పిటల్ పాలయ్యారు. దావత్‌కి వచ్చిన మిగిలిన పబ్లిక్ అంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని



పారిపోయారు. మ్యాటర్ తెలిసి పోలీసులు స్పాట్‌కి వచ్చి సీన్ కూల్ చేశారు. కేసు బుక్ చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఒక్క మటన్ ముక్క కోసం పెళ్లిని కాస్త సినిమా ఫైటింగ్ సీన్ చేసారు కదా భై!

# శాటిన్ డ్రెస్సులో అందాల రోజ్.. మత్తెక్కించే కళ్లతో..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 10:** నటి, యాంకర్ రోజ్ సర్దానా దృశ్యం 2, భూల్ భులైయా 3 వంటి చిత్రాలతో. కుండలి భాగ్య సిరీయల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా అమ్మడు సోషల్ మీడియాలో శాటిన్ సెక్సీ డ్రెస్సులో దిగిన ఫోటోలను పోస్టు చేయగా అవి వైరల్ అవుతున్నాయి.





# తమన్నా భాటియా మేని తళుకులు.. అచ్చం పాలరాతి శిల్పం లెక్కే

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 10:** టాలీవుడ్ బ్యూటీ తమన్నా భాటియా మేని చాయ గురించి చెప్పాల్సిన పనిలేదు. ముట్టుకుంటే మాసిపోయేంత అందం తన సొంతం కాగా.. మిల్కీ బ్యూటీ నిక్ నేమ్ తనకు వంద శాతం యాప్టెడ్. అయితే, వయసుతో పాటే తన అందం కూడా పెరిగిపోతోంది. లేటెస్ట ఫొటో షూట్‌లో మెరిసిపోతున్న తన ఒంటి ఛాయకు ఎవరైనా ఫిదా కావాల్సిందే.

# వెరీ హాట్ డ్రస్‌లో ఎడిన్ రోజ్..

## ఈమె అందం చూస్తే ఎవరైనా తట్టుకుంటారా?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 10:**

దుబాయ్‌కి చెందిన ఎడిన్ రోజ్ ఓ సంపన్న కుటుంబంలో జన్మించింది. నటన మీద ఆసక్తితో దుబాయ్ నుంచి ఇండియాకి వచ్చింది. హిందీ బిగ్ బాస్ 18లోకి ఎంట్రీ ఇచ్చిన ఈమె సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన హాట్ అందాలతో కుర్రకారుకి నిద్రలేకుండా చేస్తుంటుంది.





# స్విమ్ డ్రెస్‌లో రెచ్చిపోయి అందాలు...

## ఆర్జీవి భామ అప్సర రాణి..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 10:** రామ్ గోపాల్ వర్మ భామ అప్సరా రాణి అనే హీరోయిన్‌తో తనదైన స్టైల్‌లో ఓ సినిమా తెరకెక్కించాడు. తాజాగా ఈ భామ స్విమ్ సూట్‌లో అందాలు ఆరబోసి మరోసారి కుర్రకారును నిద్రపట్టకుండా చేస్తోంది.




# సుక్కు చర్రీ.. తెలంగాణ రూటెడ్ స్టోరీ..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 10:** కొంతకాలంగా టాలీవుడ్‌లో తెలంగాణ నేపథ్యం ఉన్న సినిమాలను ఎక్కువగా చూస్తున్నాం. బలగం, దసరా, లేటెస్ట్‌గా ఎల్లమ్మ, ఇడుపు కాగితం.. ఇవ్వే కాదు ఓటీటీల్లో రిలీజ్ అయిన తెలంగాణ బేస్డ్ సినిమాలెన్నో. ఇలా తెలంగాణ రూటెడ్ స్టోరీస్ మీద ఫోకస్ పెరుగుతోందనే టాక్ ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది. ఈ మధ్య హిట్ అయిన కొన్ని సినిమాలు తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఉండటంతో, మేకర్స్ కూడా అదే ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. చిన్న సినిమాల నుంచి పెద్ద స్టార్ హీరోల ప్రాజెక్ట్స్ వరకు తెలంగాణ నేటివిటీ, స్లాంగ్, కల్చర్‌కు ప్రాధాన్యం ఇచ్చే కథలపై చర్చలు జరుగుతున్నాయట. ఆడియన్స్ కూడా తెలంగాణ నేటివిటీకి కనెక్ట్ అవుతుండటంతో మేకర్స్ థింకింగ్ కూడా మారిందంటున్నారు. త్వరలో స్టార్ట్ కాబోయే రామ్‌చరణ్, సుకుమార్ సినిమాపై కూడా లేటెస్ట్ గాసిప్ ఒకటి చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ కూడా తెలంగాణ నేపథ్యంలో పక్కా రూటెడ్ స్టోరీగా ఉండబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పెద్ది సినిమా ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన నేపథ్యంలో, చరణ్ మళ్లీ ఇలా తెలంగాణా నేటివిటీకి షిఫ్ట్ అవుతాడా లేదా అన్నది ఆసక్తిగా మారింది. అయితే ఈ విషయం పై ఎలాంటి అధికారిక క్లారిటీ లేకపోవడంతో, ఇది నిజమా లేక రూమర్స్ మాత్రమేనా అన్నది తెలియాల్సి ఉంది.

# 'లెనిన్'మూవీ రివ్యూ.. అయ్యగారు నెంబర్ 1 అనిపించుకున్నారా..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 10:** అక్కినేని అఖిల్, భాగ్యశ్రీ భోర్సే జంటగా, మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్ 'లెనిన్' .శ్రీరామపురం గ్రామంలోని ద్రౌపది దేవి ఆలయ జాతర నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. అనాథ అయిన లెనిన్ (అఖిల్), ఊరి పెద్ద జయంతి (ఈశ్వరి రావు) ఇంట్లో ఆమె కొడుకు వసంత్ (ప్రమోద్ పుంజు)తో కలిసి పెరుగుతాడు. లెనిన్, భారతి (భాగ్యశ్రీ) ప్రేమించుకుంటారు. అయితే, ఊరి జాతర రాజకీయం, ఎమ్మెల్యేతో గొడవలు, ఒక ఊహించని పెళ్లి ట్విస్ట్ వల్ల లెనిన్ జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అసలు లెనిన్ ఎందుకు జైలుకు వెళ్ళాడు? జాతరలో రక్తపాతం జరిగిందా? అనేదే మిగిలిన కథ. ప్లస్ పాయింట్స్:నటన: అఖిల్ కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు, ముఖ్యంగా క్లైమాక్స్ లో అదరగొట్టాడు. హీరోయిన్ భాగ్యశ్రీ, కన్నడ నటుడు ప్రమోద్ పుంజు, శివాజీ తమ పాత్రల్లో మెప్పించారు. కథనం: పాత కథే అయినా.. మహాభారతం పాత్రలను రివర్స్ చేస్తూ డైరెక్టర్ రాసుకున్న స్క్రీన్ ప్లే లింక్ ఆకట్టుకుంటుంది. ట్విస్టులు: ఫస్ట్ హాఫ్ ఎండ్, క్లైమాక్స్ ట్విస్టులు ఊహించలేరు. టెక్నికల్ వాల్యూస్: సినిమాటోగ్రఫీ, యాక్షన్ సీక్వెన్స్ (బస్ ఛేజింగ్, ఫైట్స్) అద్భుతంగా ఉన్నాయి. నిర్మాణ విలువలు బాగా ఉన్నాయి. మైనస్ పాయింట్లు:ఫస్ట్ హాఫ్ లో కొన్ని ల్యాగ్ సీన్స్, రొటీన్ విలేజ్ లవ్ స్టోరీ.



సెకండ్ హాఫ్ లో కొన్ని ఊహించదగిన ట్విస్టులు, యావరేజ్ సాంగ్స్. బి, సి సెంటర్స్ మాస్ ఆడియన్స్‌కు, అక్కినేని ఫ్యాన్స్‌కు పండగ లాంటి సినిమా. చాలా రోజుల తర్వాత ఒక పర్ఫెక్ట్ మాస్ కమర్షియల్ హిట్ పడే అవకాశం ఉంది.

# ఫుల్లుగా తాగి.. ఆర్టీసీ బస్సు ఎత్తుకపోయిండు!

## మనోడి స్పీడుకు టోల్‌గేట్ పగిలిపాయే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:**

మందుబాబులు మూడ్‌లో ఉంటే ఏం చేస్తారో ఎవ్వరూ చెప్పలేరు. జనగామ బస్టాండ్‌ల డ్రైవర్, కండక్టర్ బస్సు పార్క్ చేసి పక్కకు పోతే.. పాలకుర్తికి చెందిన వెంకన్న అనే కిర్రాక్ మందుబాబు సీన్ లోకి ఎంట్రీ ఇచ్చిండు. తాగిన మత్తుల మైండ్ ఖరాబైందో ఏమో గానీ.. డైరెక్ట్‌గా పోయి డ్రైవింగ్ సీట్ల కూర్చున్నాడు. అంతే.. బస్సు స్టార్ట్ చేసి సూర్యాపేట హైవే మీదికి లాగించిండు. మనోడికి బస్సు నడపడం సరిగ్గా రాదు, పైగా ఫుల్లుగా తాగి ఉన్నాడు. ఇంకేముంది.. రోడ్డు మీద బస్సును పాము లెక్క జిగ్‌జాగ్‌గా




తిప్పుకుంటూ దాదాపు 21 కిలోమీటర్లు తోలుకుంటూ పోయిండు. దారిలో ఉన్న జనాలు, కార్లవాళ్లు భయంతో అటు ఇటు పరుగెత్తారు. సింగరాజుపల్లి టోల్‌గేట్ రాగానే అసలు సినిమా మొదలైంది. క్యూ లైన్ చూసుకోకుండా స్పీడ్‌గా పోయి అక్కడ ఉన్న సిమెంట్ దిమ్మెను గట్టిగ గుద్దిండు. దెబ్బకు బస్సు ముందు భాగం పచ్చడై అక్కడే ఆగిపోయింది.

టోల్‌గేట్ స్టాఫ్ త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డారు. సీన్ కట్ చేస్తే.. పోలీసులు స్పాట్‌కు వచ్చి చూసేసరికి మనోడు డ్రైవింగ్ సీట్ల నడవలేని స్థితిలో మస్తు మత్తులో ఉన్నాడు. పోలీసులు వెంకన్నను కాలర్ పట్టుకొని కిందకు దించి, గట్టిగ కేసు బుక్ చేసి లోపల వేశారు. మందు కొట్టి కార్ నడిపితేనే నానా రచ్చ అయితది.. అలాంటిది ఏకంగా ఆర్టీసీ బస్సునే నడిపిన ఈ నవాబుని ఏమనాలి భై!

# ఆడి కార్ల వచ్చి.. ఏసీల చెప్పులు కుడుతడు

## ఈ కొరియన్ మోచి మామూలోడు కాదు భై!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 10:**

ఈ నడుమ సోషల్ మీడియాలో ఒక వీడియో తెగ వైరల్ అవుతుంది. అది చూస్తే ఎవ్వరికైనా దిమ్మ తిరిగి బొమ్మ కనపడాల్సిందే. మన దేశంలో చెప్పులు తెగితే రోడ్డు పక్కన కూర్చునే మోచి దగ్గరికి పోయి 20 లేదంటే 50 రూపాయలిచ్చి కుట్టించుకుంటాం. కానీ దక్షిణ కొరియాలో ఒక చెప్పులు కుట్టే దుకాణం మాత్రం ఫైవ్ స్టార్ హోటల్ రేంజ్ లో మెరుస్తుంది. ఏంది దీని కథ అంటే..




మన దేశం నుంచి కొరియా టూర్‌కు పోయిన ఒకాయన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియో పెట్టిండు. ఆ షాపు యజమాని రోజు ఆడి కార్ల షాపుకు వస్తాడట. ఆయన దుకాణం ఫుల్ లోపల చూస్తే గిట్ల అంతా ఏసీ, ఖతర్నాక్ ఇంటీరియర్, కొత్త రకం మిషన్లతో ఒక పెద్ద ఆఫీస్ లాగా ఉంటాడు. ఇక..అక్కడ ఒక చిన్న కుట్టు వేయించుకోవాలన్నా మన ఇండియన్ కరెన్సీల రూ. 400 నుంచి రూ. 500 దాకా లాగుతాడు. అంత పైసలు తీసుకున్నా గానీ, అక్కడ జనాలు లైన్ కట్టి మరి ఓపికగా నిలబడుతున్నారు. దక్షిణ కొరియాలో పని చేసేటోళ్లకు కూలి చాలా ఎక్కువ. ఏ పనినైనా తక్కువ చేసి చూడకుండా ఫుల్ ప్రొఫెషనల్‌గా చేస్తారు. అందుకే గంత డిమాండ్ మరి..ఇక ఈ వీడియో చూసిన నెటిజన్లు మాత్రం, "పని ఏదైనా సరే.. చేసే పద్ధతి కిర్రాక్ ఉండాలి" అని కొందరు, "బాబోయ్.. 50 రూపాయల పనికి 500 ఇయ్యాల్నా!" అని ఇంకొందరు ముక్కున వేలేసుకుంటున్నారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396